

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 12 ఫిబ్రవరి 2022 సంపుటి : 03 సంచిక : 160 పేజీలు : 4 వెల : రూ 3-00

## కుటుంబ రాజకీయాల నావ మునుగుతోంది: మోదీ



లఖ్‌నవూ: ఎన్నికల సంఘం, ఈవీఎంలపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. నిజానికి కుటుంబ రాజకీయాల నావ మునుగుతోందని, ప్రజల్లో అలాంటి రాజకీయాలపై వ్యతిరేకత వస్తోందని అన్న ఆయన వాటి నుంచి తప్పించుకోవడానికే ఈసీ, ఈవీఎంలపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్‌లో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు."కుటుంబ రాజకీయాల ఓడ మునుగుతోంది. ఇది వారికి కూడా తెలుసు. అందుకే ఈవీఎం, ఎన్నికల సంఘాన్ని నిందించడం ప్రారంభించారు. వాళ్లు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మరు. కుటుంబ రాజకీయాల్ని మొత్తమే అంగీకరించరు. సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉండగా రాష్ట్రంలో 'గూండా రాజ్యం' పాలన సాగింది. యూపీ ప్రజలకు అది ఇంకా గుర్తుండే ఉంటుంది. అఖిలేష్ యాదవ్ ఇప్పుడు ఎన్ని స్టంట్స్ వేసినా ప్రజలు నమ్మరు. మళ్లీ అధికారంలోకి రాబోయేది బీజేపీనే" అని మోదీ అన్నారు.

### బొత్స కుమారుడి వివాహ వేడుకకు హాజరైన సీఎం జగన్

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో జరిగిన మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడి వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధువరులు డాక్టర్ లక్ష్మీనారాయణ్ సందీప్, పూజితను సీఎం జగన్ దంపతులు ఆశీర్వదించారు.



### నటుడు మోహన్‌బాబును కలిసిన మంత్రి పేర్ని నాని



హైదరాబాద్: సినీ నటుడు మోహన్‌బాబును మంత్రి పేర్ని నాని శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. మోహన్‌బాబు ఇంటికి వెళ్లిన మంత్రి.. సినీ పరిశ్రమకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. నిన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చిరంజీవి బృందం భేటీ వివరాలను మోహన్‌బాబుకు మంత్రి పేర్ని నాని వివరించారు.

## 'అశోక్‌బాబైనా.. చంద్రబాబైనా చట్టం ముందు సమానమే..'

**అవినీతిపరుడి కోసం టీడీపీ తాపత్రయపడుతోంది**

**మంత్రి కొడాలి నాని**

అమరావతి: దొంగ సర్టిఫికెట్‌తో అశోక్‌బాబు ప్రమోషన్ పొందాడని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఫేక్ డిగ్రీ సర్టిఫికెట్ పెట్టి ప్రమోషన్లు సంపాదించాడని మండిపడ్డారు.అశోక్‌బాబుపై ఫిర్యాదు చేసింది.. వైఎస్సార్‌సీపీ కాదని.. సాటి ఉద్యోగే అశోక్‌బాబుపై ఫిర్యాదు చేశారన్నారు. "అశోక్‌బాబు అరెస్ట్‌పై టీడీపీ గగ్గోలు పెడుతోంది. అవినీతి పరుడు కోసం టీడీపీ తాపత్రయపడుతోంది. అశోక్‌బాబైనా.. చంద్రబాబైనా చట్టం ముందు సమానమే.. దొంగలను వెనుకేసుకొస్తున్న ముఠా నాయకుడు చంద్రబాబు. అశోక్‌బాబు కేసును లోకాయుక్త సీఐడీకి అప్పగించింది. ఇంటర్ చదివి.. డిగ్రీ చదివినట్టు అశోక్‌బాబు దొంగ సర్టిఫికెట్లు సృష్టించాడు. అశోక్‌బాబు ఏం తప్పు చేశాడని చంద్రబాబు నిస్సిగ్గుగా అడుగుతున్నారు. తప్పుడు చేశాడు కాబట్టే సీఐడీ అరెస్ట్ చేసిందని" మంత్రి కొడాలి నాని అన్నారు.



## ఎమ్మెల్సీ అశోక్‌బాబు అరెస్టుపై భగ్గుమన్న టీడీపీ



అమరావతి,ఫిబ్రవరి11 ఎమ్మెల్సీ అశోక్‌బాబు అరెస్టుపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యపై నిలదీస్తున్నందుకే.. ప్రభుత్వం కక్షగట్టి అరెస్ట్ చేయించిం దని ఆరోపించారు. అసలు అర్ధరాత్రి పూట అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. సర్వీస్ మేటర్స్‌లో తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ చేస్తున్న ప్రతి తప్పుకు త్వరలోనే మూల్యం చెల్లించక తప్పదని చంద్రబాబు హెచ్చరించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదన్నారు. వరుసగగా టిడిపి నేతలను అరెస్ట్ చేస్తున్న తీరు దారుణమన్నారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు ఇది నిదర్శనమన్నారు. అశోక్ బాబు అరెస్ట్‌పై కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మట్లాడిన పార్టీ అధినేత వారికి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని తప్పుడు కేసులపై న్యాయ పోరాటం చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఉద్యోగుల పీఆర్సీపై

**కక్షసాధింపు చర్యలకు పరాకాష్ట అన్న చంద్రబాబు**

**కుటుంబ సభ్యులకు ఫోన్‌లో పరామర్శ**

**అరెస్టుపై యనమల తదితర నేతల ఆగ్రహం**


ప్రశ్నించినందుకే కక్షసాధింపులో భాగంగా టీడీపీ నేత అశోక్ బాబును సీఐడీ అధికారులు అరెస్టు చేశారని యనమల రామకృష్ణుడు విమర్శించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. అశోక్‌బాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళన సమయంలోనే ఆయనపై అక్రమ కేసు నమోదు చేయడం కుట్రపూరితం కాదా? అని ప్రశ్నించారు.అటు టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు అరెస్టుపై టీడీపీ నేత, మాజీ మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. తప్పుడు ధ్రువపత్రం అందించారని అర్ధరాత్రి పూట అరెస్ట్ చేయడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల తరఫున పోరాటం చేస్తున్నందుకే అశోక్‌బాబుపై జగన్ సర్కారు కక్ష సాధిస్తుందని లోకేష్ విమర్శలు చేశారు. ఇది కోర్టులో నిలబడే కేసు కాదని.. తాము అక్కడే పోరాడి తేల్చుకుంటామని టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అక్రమ అరెస్టును మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ పోలీసులు స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలు తగవని హితవుపలికారు. అధికారంలో ఉన్న పార్టీలు ఐదేళ్లకోసారి ప్రభుత్వాలు మారితే ఉండరని, పోలీసులు మాత్రం శాశ్వతంగా ఉంటారన్న విషయం గ్రహించాలన్నారు. అర్ధరాత్రి సమయంలో టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబును అరెస్ట్ చేయడం సరికాద న్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను వైసీపీ ప్రభుత్వం మానుకోకపోతే ప్రజలు బుద్ధి చెప్పక తప్పదన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని కొనకళ్ల నారాయణరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు అరెస్ట్



గుంటూరు: టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబును ఏపీ సీఐడీ అధికారులు శుక్రవారం ఉదయం అరెస్ట్ చేశారు. అశోక్‌బాబును అదుపులోకి తీసుకున్న అధికారులు.. గుంటూరు సీఐడీ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. అశోక్‌బాబు అసిస్టెంట్ కమర్షియల్ ఆఫీసర్‌గా పనిచేసే సమయంలో బీకాం చదవకపోయినా చదివినట్టు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు సీఐడీ అధికారులు తెలిపారు.కొంతమంది అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అశోక్‌బాబు రికార్డులను ట్యాంపరింగ్ చేసినట్లు సీఐడీ పేర్కొంది. అశోక్‌బాబుపైన సెక్షన్ 477ం, 465, 420 కింద సీఐడీ అధికారులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చారని మెహర్ కుమార్ అనే ఉద్యోగి అశోక్ బాబుపై లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. అశోక్‌బాబు ఇచ్చిన తప్పుడు సమాచారంపై జాయింట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గీతామాధురి సీఐడీకి ఫిర్యాదు చేశారు.గీతామాధురి ఫిర్యాదుతో సీఐడీ అధికారులు అశోక్‌బాబుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొంది. స్పెషల్ చీఫ్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ నుంచి లోకాయుక్త రిపోర్ట్ తెప్పించుకుంది. 2021 ఆగస్టులో అశోక్‌బాబు కేసును సీఐడీకి అప్పగించాలంటూ లోకాయుక్త ఆదేశాలు జారీచేసింది. ఏమి చర్యలు తీసుకున్నారో కూడా తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డర్‌లో లోకాయుక్త పేర్కొంది. ఎన్నికల అఫిడవిట్‌లో కూడా ఎమ్మెల్సీ అశోక్‌బాబు.. తాను గ్రాడ్యుయేట్ అంటూ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు సీఐడీ అధికారులు పేర్కొన్నారు.

### అశోక్‌బాబును అరెస్ట్ చేసి ఎక్కడికి తీసుకెళ్లారో తెలియదు: ఎంపీ రఘురామ



న్యూఢిల్లీ: తెలుగుదేశం పార్టీ నేత, ఎమ్మెల్సీ అశోక్‌బాబు అరెస్టును ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో ఎలా ఉంటుందో తనకు తెలుసని అన్నారు. జగన్ రెడ్డి డైరెక్ట్‌గా జైలుకు వెళ్లారు.. కాబట్టి ఏమీ తెలియదన్నారు. అశోక్‌బాబు తండ్రి చనిపోతే ఆయనకు ఉద్యోగం ఇచ్చారని తెలిపారు. లోకాయుక్తలో ప్రభుత్వానికి తెలిసిన వారితో పిటిషన్ వేయించి సీఐడీతో అశోక్‌బాబును అరెస్ట్ చేయించారని విమర్శించారు. అర్ధరాత్రి అరెస్ట్ ఏంటో అర్థం కావడం లేదన్నారు. సీఎం జగన్‌కు.. సీఐడీకి ఉన్న బంధం ఏంటో తెలియదన్నారు. అశోక్‌బాబును అరెస్ట్ చేసి ఎక్కడికి తీసుకెళ్లారో కూడా తెలియదని రఘురామ అన్నారు.అశోక్‌బాబు ఏమైనా తప్పు చేస్తే సర్వీస్ రూల్స్ యాక్షన్ తీసుకుంటుందని, కానీ సీఐడీకి అప్పగించడం ఏంటని ఎంపీ రఘురామ ప్రశ్నించారు. లేని హక్కును కల్పించుకుని సీఐడీ అధికారులు అశోక్‌బాబుపై క్రిమినల్ కేసు పెట్టారని విమర్శించారు.అశోక్‌బాబుకుఎలాంటిహాని చేయొద్దన్నారు. ఈ అరెస్టుపై రాష్ట్రపతి, కేంద్ర హోంమంత్రికి లేఖ రాస్తానన్నారు.ఒక సిట్టింగ్ ఎమ్మెల్సీనిఎలాఅరెస్ట్‌చేస్తారని ప్రశ్నించారు. తనకు జరిగిన అన్యాయం ఎవరికీ జరగొద్దని రఘురామ కృష్ణంరాజు అన్నారు.

## ఏపీకి చరిత్రలో ఎవరు చేయని నష్టం జగన్ చేశారు: చంద్రబాబు

అమరావతి: ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. చరిత్రలో ఎవరూ చేయని నష్టం జగన్ చేశారన్నారు. ఒక్కసారి యువత ఆలోచన చేయాలన్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న దశలో ఆంధ్రప్రదేశ్ పతనావస్థలోకి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు.జగన్‌కు సొంత లాభం తప్ప.. ప్రజాక్షేమం పట్టదని చంద్రబాబు విమర్శించారు.



వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జీవన ప్రమాణాలు దిగజారిపోయాయని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ సర్కార్‌ను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ద్రోహుల ఆట కట్టించాలంటే.. ప్రజాచైతన్యం రావాలన్నారు. రాష్ట్రాన్ని జగన్ సర్కార్ అప్పుల ఊబిలోకి నెట్టేసిందని విమర్శించారు. రెండున్నరేళ్లలో జగన్‌రెడ్డి రూ. 7లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబంపై రూ. 5 లక్షల అప్పు భారం మోపారన్నారు. జగన్ చేసే అప్పులు ఎవరూ కట్టరని.. రేపు ప్రజలే కట్టాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్లు పెడుతున్నారని చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## అత్యవసర పిటిషన్‌కు సుప్రీం నో.. చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: పిటిషన్?పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ స్పందిస్తూ.. హిజాబ్ అంశంపై కర్ణాటక హైకోర్టును విచారణ చేయనివ్వండి. ఆదేశాలు వెలువడక ముందే ఏం చేయగలం?. ఏమి జరుగుతుందో మాకు తెలుసు. దయచేసి ఈ అంశాన్ని పెద్దది చేయొద్దు. అసలు ఈ అంశాన్ని జాతీయ స్థాయి.. ఢిల్లీకి తీసుకురావడం సరైందేనా? ఒక్కసారి ఆలోచించండి. దేశ పౌరులు అందరి ప్రాథమిక హక్కులను కాపాడేందుకే మేము ఇక్కడ ఉన్నాం. సరైన సమయంలో తప్పకుండా వాదనలు వింటాం. హిజాబ్? వ్యవహారాన్ని పెద్దది చేయకండి" అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. కర్ణాటక ప్రభుత్వం ముస్లిం స్టూడెంట్స్? హిజాబ్?తో ప్రభుత్వ విద్యా సంస్థల్లోకి అనుమతించకపోవడం తెలిసిందే. ఈ అంశంపై దాఖలైన పిటిషన్?ను కర్ణాటక హైకోర్టు విచారిస్తోంది. అంతేకాదు విచారణ ముగిసే వరకు ఎవరూ మతపరమైన వస్త్రధారణతో రావద్దని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. పిటిషన్ పై తదుపరి విచారణను ఫిబ్రవరి 14కు వాయిదా వేసింది. ఈ వ్యవహారంపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నారు. కర్ణాటక హైకోర్టు మధ్యంతర ఆదేశాలతో ముస్లిం మహిళలకే నష్టమని, దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలని ఓ విద్యార్థి పిటిషన్? దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో పిటిషన్? విచారణకు సుప్రీం నో చెప్పింది.

# సంపాదకీయం

శుక్రవారం 11 ఫిబ్రవరి 2022

## అనవసర హిజాబ్ రాద్దాంతం

కర్ణాటకలో మొదలైన ఒక వివాదం క్రమేపీ దేశవ్యాప్తంగా విస్తృతమైన చర్చకు తెరలేపింది. హిజాబ్ (తలచుట్టూ కపుకునే కండువా) ధరించడంపై ఉడిపిలోని ప్రభుత్వ బాలికల ప్రీ–యూ నివర్శిటీ కళాశాలకు వ్యతిరేకంగా గత డిసెంబర్ నెలలో కొంతమంది విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఆ తరువాత వివిధ ఘటనల నేపధ్యంలో కర్ణాటక ప్రభుత్వంపాఠ శాలలకు మూడు రోజుల సెలవు ప్రకటించింది. దీంతో ఇది పెద్ద వివాదానికి దారితీసింది. కళాశాలలు. హింస, నిరసనల నేపథ్యంలో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు కూడా విధించారు. డ్రెస్ కోడ్‌పై ఎవరినీ బలవంతంచేయొద్దన్న న్యాయస్థానం.. ఈ సోమవారం నుంచి విద్యాసంస్థలు తెరచుకో వచ్చని కర్ణటక ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మతపర మైన దుస్తుల కోసం పట్టుబట్టకూడదని తీర్పువచ్చేవరకు, క్లాస్ రూంలలో విద్యార్థులు హిజాబ్‌లు, కాషాయ కండువాలు ధరించవద్దని సూచించింది. కాగా ముస్లిం యువతులు పాఠశా లలు, కళాశాలల్లో హిజాబ్ ధరించడంపై కర్ణాటకలో వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ వ్యవహారం కోర్టులో ఉండగా.. మరో వైపు ఇదే అంశంపై రాజకీయ దుమా రం కొనసాగుతోంది. అయితే, కర్నాటక కోస్తా ప్రాంతానికి చెందిన రాజకీయ పరిశీలకులు ఈ వివాదాన్ని రాజకీయాలకు సంబంధించినదిగా అభివర్ణిస్తున్నారు. ఇది విద్యార్ధుల సమస్య ఏమాత్రం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి డిసెంబర్ నెలలో ఉడిపిలోని ప్రభుత్వ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు తరగతి గదిలో తమను హిజాబ్ ధరించడానికి అనుమతించనందుకు కళాశాల లోపల నిరసనకు దిగారు. డిసెంబరు 30, 2021 నుండి నిరసన కొనసాగు తోంది. నిరసన తెలిపిన విద్యార్థుల్లో ఒకరు జనవరి 31న హైకోర్టును ఆశ్రయించడంతో సమస్య చెలరేగింది. ఆ తరువాత ఈ సమస్య రాష్ట్రంలోని కనీసం 42 కళాశాలల్లో గందరగోళా నికి దారితీసింది. అయితే, మత రాజకీయాలు ప్రబలంగా ఉన్న కోస్తా ప్రాంతంలో ఎన్నికల ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయడం దీని వెనుక ప్రధాన సమస్య అని ఇటువంటి సంఘటనలను నిశితంగా పరిశీలిస్తున్న నిపుణులు.. కార్యకర్తలు అంటున్నారు. హిజాబ్‌పై మొదటి నిరసన ఉడిపిలో జరిగినప్పుడు, క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా మద్దతు ఉన్న విద్యార్థి ఉద్యమం వారికి మద్దతు ఇచ్చింది. ఉడిపి బీజేపీ ఎమ్మెల్యే, కాలేజీ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు రఘుపతి భట్ తొలుత స్పందించారు. ఈ అంశం కాంగ్రెస్‌కు చెందిన ముస్లిం ఓట్లను చీల్చేందుకు సిఎఫ్ఐకి అవకాశం కల్పించిందని ఈ ప్రాంత రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కొన్ని వార్డులను గెలుచుకుంది అదేవిధంగా వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని యోచిస్తోంది. మరోవైపు 2013 ఎన్నికల్లో ఓడిపోయి 2018లో చివరి నిమిషంలో టికెట్ దక్కించుకున్న రఘుపతి భట్ తన ఓటు బ్యాంకును పదిలం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పరిశీలకులు అంటున్నారు. ఈ వివాదం స్థానికంగానే ముగిసి పోయేదే. కానీ, రఘుపతి భట్ అలాగే ఏబీవీపీ ప్రోత్సాహంతో రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు విస్తరించిం దని సీఎఫ్ఐ నాయకులు తెలిపారు. విద్యార్థులు తమ వద్దకు వచ్చినతర్వాతమాత్రమేసమస్యలోతలదూర్చింది" అని చెప్పా రు. మేము దాగుడు మూతలు ఆడము, మేము అమ్మాయిలతో ఉన్నాము. వారికి న్యాయం జరిగే వరకు మేము అండగా ఉంటాము. వారువారి రాజ్యాంగ హక్కులను డిమాండ్ చేస్తున్నారు. మేము వారికి బహిరంగంగా మద్దతు ఇస్తున్నాము" అని ఆయన స్పష్టం చేశారు. నిరసనలో ఉన్న విద్యార్థులు తమ హక్కులను కోరుతూ మొదట వారి ప్రిన్సిపాల్.. సంబంధిత అధికారులను సంప్రదించారు. అయితే, వారు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. దీంతో విద్యార్థులు మమ్మల్ని తరువాత హైకోర్టును ఆశ్రయించారు. ఇది అకస్మాత్తుగా తలెత్తిన సమస్య కాదు. పదే పదే ఈ ప్రాంతంలో ఈ సమస్య తలెత్తుతోంది. డిప్యూటీ కమిషనర్ సమస్యను పరిష్కరించవచ్చు, కానీ రఘుపతి భట్‌ను సవాలు చేసే ధైర్యం ఎవరికీ లేదు "అని రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు. ఈ వివాదానికి ఎమ్మెల్యే, బీజేపీ నేతలపై ఆయన నిందలు వేస్తున్నారు. 'ఇది రఘుపతి భట్ రాజకీయం. యశ్‌పాల్ సువర్ణ (బీజేపీ నేత) రాజకీయంగా ఎదగాలని చూస్తున్నారని, అందుకే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. బీజేపీ, సంఘ్‌పరివార్ విభజనకు పూనుకుంటున్నారని పుంజల్‌కట్టె అంటున్నారు. రాజకీయాలు.. కాషాయ జెండా కట్టడం, కాషాయ జెండా ఎగురవేయడం, ముస్లిం అమ్మాయిలపై దాడులు చేయడం.. ఇవన్నీ హిందూ, ముస్లింలను విభజించే బీజేపీ అజెండాలే.. బీజేపీకి చూపించే అభివృద్ధి ఏమీ లేదు, అందుకే ఎన్నికల్లో తమకు తోడ్పడే సమాజాన్ని పోలరైజ్ చేస్తున్నారు. అంటూ తీవ్రంగా విమర్శిస్తు న్నారు పుంజల్‌కట్టె. ఆరోపణలను ఖండిస్తున్న బీజేపీ.. అకస్మా త్తుగా ఈ సమస్య తఎందుకు తలెత్తింది అనే ప్రశ్నకు సమాధా నంగా ఇది భారతదేశ పరువు తీయడానికి అంతర్జాతీయ సమూహాలు చేసిన కుట్ర అని భట్ ఆరోపించారు. "నవంబర్ 1న, మేము పాఠశాలలో 1,000 మంది విద్యార్థులందరినీ ఫోటో తీశాము. విద్యార్థులలో ఎవరూ ఆ సమయంలో హిజాబ్ ధరించలేదు. నిరసన వ్యక్తం చేస్తున్న ఆరుగురు బాలికలలో నవంబర్ 29 న హిజాబ్ లేకుండా కార్యాలయం వద్ద ప్రమాణం చేయడం కనిపించింది. అకస్మాత్తుగా, డిసెంబర్ 30 నుంచి ఈ విద్యార్థులు తమ నిరసనలు ప్రారంభించారు. దీని వెనుక, క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి కొన్ని సంస్థలు ఉ న్నాయని ఇది స్పష్టంగా సూచిస్తుంది." అంటూ ఆయన వివరించారు.

## పీఎం కేర్స్ ఫండ్ లో కనిపించని ఫలితాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11, ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీఎం కేర్స్ నిధి కార్యక్రమం ఆశించిన ఫలితాలను రాబట్టడంలో విఫలమైంది. విరాళాల రూపం వచ్చిన మొత్తంలో సగం కూడా ఖర్చు చేయడం లేదు. అంతేకాదు? పీఎం కేర్స్ కింద కొనుగోలు చేసిన మేడిన్ ఇండియా వెంటిలేటర్లు గొడ్లకు పరిమితం కావడం విమర్శలకు దారితీస్తోంది. కరోనా సమయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పీఎం కేర్స్ ఫండ్‌ను ప్రారంభించారు ప్రధాని నరేంద్ర మోడీ. అన్ని రకాల అత్యవసర వైద్యలు అందించేందుకు నిధులు సమకూర్చేందుకు ఇది ఏర్పాటయ్యింది. తొలి ఏడాది కేర్స్ ఫండ్‌కు 7 వేల 14 కోట్ల రూపాయల విరాళంగా వచ్చాయి. అందులో 3 వేల 976 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయ్యాయి. 2020 మార్చి నుంచి 2021 మార్చి మధ్య కాలంలో కేర్స్ ఫండ్‌కు 7 వేల 676 కోట్ల రూపాయలు విరాళంగా అందాయి. ఈ మొత్తంలో 495 కోట్ల రూపాయలు విదేశాల నుంచి వచ్చాయి. కాగా, అంతకు ముందు సంవత్సరం ఖర్చు కాని 3 వేల 77 కోట్లతో పాటు వడ్డీ రూపంలో సమకూరిన 235 కోట్ల రూపాయలతో పీఎం కేర్స్ నిధి 10 వేల 990 కోట్ల రూపాయలకు చేరింది. అయితే? ఇందులో 64 శాతం నిధులు ఖర్చే కాలేదు. గత ఏడాది మార్చిలో పీఎం కేర్స్ నుంచి 3 వేల 976 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అందులో 6 కోట్ల 60 లక్షల డోసుల కరోనా వ్యాక్సీన్ కోసం 13 వందల 92 కోట్ల రూపాయలు చెల్లించారు. అలాగే, 50 వేల మేడ్ ఇన్ ఇండియా వెంటిలేటర్ల కొనుగోలుకు మరో 13 వేల 11 కోట్ల రూపాయలు వెచ్చించారు. అయితే, పలు పీఎం కేర్స్ ఫండ్స్‌తో కొన్న వెంటిలేటర్లలో చాలా వరకు నిరుపయోగంగా మిగిలిపోయాయి. లోపాల కారణంగా కొన్ని మూలకు చేరితే? శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఇంకొన్నింటిని పక్కన పెట్టారు. గత ఏడాది నవబంర్‌లో జమ్మూ–కాశ్మీర్లో నిర్వహించిన ట్రయల్ రన్‌లో వంద వెంటిలేటర్లు పనిచేయలేదు. అలాగే, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ ఆస్పత్రుల్లో కూడా ఉపయోగించే సిబ్బంది లేకపోవడం వల్ల వెంటిలేటర్లను పక్కనపెట్టేసిన విషయం గత మే నెలలో వెలుగు చూసింది. ఇదిలా ఉంటే, 2020 లాక్‌డౌన్ సమయంలో తీవ్ర ఇబ్బందులు పడ్డ వలస కూలీల కోసం వెయ్యి కోట్ల రూపాయలు పక్కన పెట్టారు. అలాగే, సెకండ్ వేవ్ సమయంలో నెలకొన్ని తీవ్ర ఆక్సిజన్ కొరతను అధిగమించేందుకు 162 ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు చేశారు. దీని కోసం 201 కోట్ల రూపాయలు వెచ్చించారు. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని ల్యాబ్‌లో కరోనా టీకాలను పరీక్షించి విడుదల చేసేందుకు 20 కోట్ల రూపాయలు వెచ్చించారు. బీహార్లోని పాట్నా, ముజాఫర్‌పూర్‌లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు కరోనా ఆస్పత్రులతో పాటు వివిధ రాష్ట్రాల్లో 16 కరోనా టెస్ట్ ల్యాబ్‌ల కోసం 50 కోట్ల రూపాయల ఖర్చయ్యింది. మొత్తానికి పీఎం కేర్స్ ఫండ్‌కు భారీగా విరాళాలు వస్తున్నా? వాటిని వినియోగానికి మాత్రం ప్రభుత్వం సరైన శ్రద్ధ చూపడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

## మాజీ మంత్రి పక్కచూపులు



ఒంగోలు, ఫిబ్రవరి 11 పాలేటి రామారావు. చీరాల మాజీ ఎమ్మెల్యే. 1994, 1999లో చీరాల నుంచి టీడీపీ తరఫున రెండుసార్లు గెలిచారు. 1994లో కొణిజేటి రోశయ్యపై గెలుపొందటంతో ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రి అయ్యారు పాలేటి. ఆ తర్వాత చీరాలను పదేళ్లపాటు శాసించారు. 2004లో తిరిగి కొణిజేటి రోశయ్యపై ఓడి 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరిపోయారు. ఆ తర్వాత వైసీపీలో చేరినా 2019 ఎన్నికల టైమ్‌కు మళ్లీ టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. కొద్దికాలానికే ఎమ్మెల్యే కరణం బలరాం ఆయన తనయుడు కరణం వెంకటేష్‌తో కలసి వైసీపీ గూటికి చేరుకున్నారు పాలేటి. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మినహా ఎప్పుడూ ఓ స్థిరమైన ఆలోచన లేదనే విమర్శ పాలేటిపై ఉంది. పాలేటి రామారావు పొలిటికల్ కెరియర్‌ను పరిశీలిస్తే.. ఆయన ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో.. ఎవరికి మద్దతుగా నిలుస్తారో చెప్పడం కష్టమంటారు అనుచరులు. అప్పట్లో ఎన్టీఆర్ గాలిలో కొణిజేటి రోశయ్యపై గెలిచారన్న క్రెడిట్ తప్ప రాజకీయంగా ఆయన సాధించిందేమీ లేదని స్థానికంగా చెప్పుకొంటారు. ఆయన ఉన్న పార్టీలో తనకు పనులు జరుగుతున్నంత వరకూ ఓకే.. లేకపోతే పెట్టే బేడా సర్దేస్తారనే విమర్శ ఉంది. ఇప్పటి వరకూ రాజకీయ మిత్రులుగా ఉన్న పాలేటి.. ఎమ్మెల్యే కరణం బలరాం మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందట. ఇటీవల అనుచరులతో వరస సమావేశాలు నిర్వహిస్తోన్న పాలేటి.. తనను రాజకీయంగా పక్కన పెట్టారని.. బలరాం గెలుపుకోసం తాను ఎంతో కృషి చేసినా అన్యాయం చేస్తున్నారని వాపోయారట. ప్రస్తుతం వైసీపీలో తన మాట చెల్లుబాటు కావటం లేదని.. పనులు కాకుండా ఓ కీలక నేత అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారట పాలేటి. ఎలాగూ టీడీపీ చీరాల నియోజకవర్గం బెర్తు ఖాళీగా ఉండటంతో అక్కడ ఓ కర్చీఫ్ వేసేందుకు సిద్ధమవుతున్నారనే టాక్ నడుస్తోందట. ఇప్పటి వరకూ నేతలంతా పాలేటిని వాడుకుని వదిలేశారన్న సింపతి వర్కవుటైతే ఇంకోసారి ఎమ్మెల్యేగా గెలవాలన్న ఆశలోఉన్నారట. సరిగ్గా ఇదే సమయంలో ఆయన అనుచరుడు గవిని శ్రీనివాసరావు చేసిన కామెంట్స్ దుమారం రేపుతున్నాయి. చీరాల మాజీ ఎంపీపీ, ప్రస్తుతం ఏపీ పట్టణ మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ డైరెక్టరైన గవినిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. అంబేద్కర్‌ను దూషించారని ఆరోపిస్తూ వైసీపీ నేత ఇచ్చిన ఫిర్యాదు మేరకే గవినిపై కేసు పెట్టారు. ఇదే అంశంపై జిల్లాలో ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఆందోళనలు చేపట్టడంతో రాజకీయం హీటెక్కింది. తాజా వివాదంలోకి ఎంట్రీ ఇచ్చిన పాలేటి.. తన అనుచరుడు గవిని తరపున క్షమాపణలు కూడా చెప్పారట. అయిప్పటికీ దళిత సంఘాలు గవినిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో పాలేటికి ఏమీ పాలుపోవడం లేదట. తన ఒక్కగానొక్క ప్రధాన అనుచరుడ్ని ఈ వివాదం నుంచి ఎలా బయటపడేయాలో అర్థం కావడం లేదట పాలేటికి. రాజకీయంగా తిరిగి కరణం దగ్గరకో లేక ఇతర వైసీపీ నేతల వద్దకో వెళ్లి కేసు రాజీ చేయించలేకపోతున్నారట. పాలేటి టీడీపీలోకి వెళ్తున్నారన్న ప్రచారంతో వైసీపీ నేతలు ఆయనకు సహకరించే పరిస్థితి లేదని టాక్. అటు టీడీపీ నుండి స్పష్టత లేకపోవటం.. ఆయనపై చంద్రబాబుకు సరైన నమ్మకం లేక.. విపక్ష పార్టీ నేతలు కూడా పరోక్షంగానైనా మద్దతిచ్చే అవకాశం కనిపించడం లేదు. బీసీలు ఎక్కువగా ఉండే చీరాలలో తానే పెద్ద బీసీ నేతను అని చెప్పుకొంటారు పాలేటి. అయితే తమకు ఆయన చేసింది ఏమీ లేదని నిట్టూరుస్తూ బీసీ నేతలు పాలేటి వెంట నిలవడం లేదట. దీంతో మాజీ మంత్రి అవుట్ డేటెడ్ లీడర్‌గా మారిపోయారన్న అభిప్రాయం జనాల్లో ఉ న్నట్టు అనుచరులే చెవులు కొరుక్కుంటు న్నారట. మరి.. కేసు నుంచి అనుచరుడిని ఎలా కాపాడుకుంటారో.. రాజకీయ భవిష్యత్‌ను ఏ విధంగా చక్కదిద్దుకుం టారో చూడాలి

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### – టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర

మచిలీపట్నంఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమంపై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పోలీసులను పెట్టి ఉద్యోగుల ఉద్యమాన్ని ఎంత అణచివేయాలని చూసినా ఉవ్వెత్తున ఎగిసిపడి విజయవాడను హోరెత్తించింది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి ఉద్యోగుల పట్ల కక్ష ధోరణితో వ్యవహరించకుండా వారి డిమాండ్ల పరిష్కరదిశగా ముందుకెళ్ళాలని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రభుత్వం ఉ ద్యోగస్తులకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, మీ ఇష్టం వచ్చినట్లు జి.వో.లు ఇస్తూ, వారికి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న ఉద్యోగులను పోలీసులతో అణచాలని చూడటం




సిగ్గుచేటు. ఐకమత్యంగా పోరాటం చేస్తున్న ఉద్యోగస్తులకు మా సంపూర్ణమద్దతు తెలియజేస్తున్నాం. ఉద్యోగస్తుల పోరాటానికి రాష్ట్రంలోని అన్ని ప్రజాసంఘాలు, వర్తక, వాణిజ్య, వ్యాపార సంఘాలతో పాటు సామాన్యప్రజల మద్దతుకూడా పుష్కకలంగా ఉంది. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా భేషజాలకు పో కుండా ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు, వారి డిమాండ్లపై పునరా లోచించుకోని వారికి అన్నివిధాలుగా న్యాయం చేయాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా అని తెలిపారు

## అశోక్ బాబును అర్థరాత్రి దొంగల్లా వచ్చి అరెస్ట్ చేయాల్సిన అవసరమేంటి : అచ్చెన్నాయుడు

అమరావతి ఏపీ ఎన్జీవో మాజీ అధ్యక్షుడు, టీడీపీ ఎమ్మెల్సీ అశోక్బాబును గురువారం రాత్రి సీఐడీ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. పదోన్నతి కోసం నకిలీ విద్యార్హతలను చూపించారన్న ఆరోపణలపై ఆయన్ను విజయవాడలో అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆయన అరెస్ట్ను టీడీపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇప్పటికే పలువురు తెలుగు తమ్ముళ్లు మీడియాతో మాట్లాడగా.. తాజాగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన రూపంలో స్పందించారు. అబద్ధపు పునాదుల మీద అధికారాన్ని చేపట్టిన జగన్ రెడ్డి.. అరాచకంతో పాలన సాగిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. వైసీపీ వైఫల్యాలు, తప్పుల్ని పశ్నించిన టీడీపీ నేతల్ని అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులతో ?వేధిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఐడి కార్యలయానికి టీడీపీ నేతలు

విజయవాడటీడీపీ నేత అశోక్ బాబు అరెస్ట్ సమాచారం తెలుసుకుని పలువురు తెదేపా నేతలు గుంటూరులోని సీఐడీ కార్యాలయం వద్దకు వచ్చారు. సీఐడీ కార్యాలయం వద్దకు వెళ్లకుండా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అశోక్ బాబును కలుసుకునేందుకు దేవినేని ఉమతో పాటు పలువురు తెదేపా నేతలు రాగా.. పోలీసులు అనుమతించలేదు. దీంతో పోలీసులు, తెదేపా నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఉమతో పాటు.. తెదేపా నేతలు కోవెలమూడి రవీంద్ర, బుచ్చిరాం ప్రసాద్, పిల్లి మాణిక్యరావు, సుఖవాసి, కనపర్తిలను అరెస్ట్ చేశారు. అశోక్బాబుపై సీఐడీ అధికారులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని తెదేపా నేతలు అనుమానం వ్యక్తం చేశారు. గతంలో ఎంపీ రఘురామకృష్ణరాజుని కూడా కొట్టారన్న నేతలు.. అందుకే అశోక్ బాబును చూపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన అంగన్వాడీ టీచర్

### స్పందించని మహిళా కమిషన్

తిరుపతిఅంగన్వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం పై మహిళా కమిషన్ స్పందించింది. చంద్రగిరి నియోజకవర్గం కుంట్ర పాకం, అంగన్వాడి స్కూల్ టీచర్ ఆత్మహత్యాయత్నం ఆరా తీసింది. తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు వంశీ ప్రియను మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి పరామర్శించారు. బాధితురాలి ఆరోగ్యం పై ఆరా తీసి రుయా ఆసుపత్రి సూపరిండెంట్ తో మాట్లాడి.. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించవలసిందిగా కోరారు బాధితురాలి తో మాట్లాడి ఆత్మహత్యలు పరిష్కారం కాదని, ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కార దిశగా న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ లో ఉన్న మహిళలందరూ కలిసి సమస్యలు ఉన్నప్పుడు ధైర్యంగా గా నిలవాలని, అందరికీ ఆదర్శంగా నిలిచేలా అంగన్వాడీ టీచర్స్ ఎదుర్కోవాలన్నారు. ఆత్మహత్య ప్రయత్నం చేయటం మంచిది కాదని చెప్పారు. పృబాధితురాలు మాట్లాడుతూ... తన పై అధికారి సి డి పి ఓ ప్రమీల గత కొంత కాలంగా తనను వేధిస్తున్నారని, కులం పేరిట తన కుటుంబంలో తన వ్యక్తిగత విషయాల గురించి అందరి ముందు మాట్లాడి తన్ను మానసికంగా కృంగదీస్తుంది.. ఉద్యోగం చేయకుండా అడ్డు పడుతోందని, విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించానని చెప్పంది

## లారీ, కారు ఢీ ముగ్గురు దుర్మరణం

కర్నూలు కర్నూలు : జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. ఉలిందకొండ వద్ద జాతీయ రహదారిపై ఆగివున్న లారీని ఒక కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారంఅందినవెంటనేపోలీసులుఅక్కడకుచేరుకుని మృతదేహా లను స్వాధీనం చేసుకున్నారు. మృతులు అనంతపురం జిల్లా ధర్మవ రంకి చెందిన శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి , ఆదిలక్ష్మిగా గుర్తించారు. ఈరోజుఉదయం ధర్మవరం కేశవ నగర్ నుండి హ్యుండా సిటీకారులో హైదరాబాద్ కు ఆసుపత్రి వెళ్తుండగా కర్నూలు వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శ్రీశైలంలో 22 నుంచి మార్చి 4 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 22 నుంచి మార్చి 4 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలకు నల్లమల అడవుల నుంచి కాలినడకతో శ్రీశైలం వచ్చే భక్తులకు శివస్వాములకు ముఖ్యంగా ప్రాదాన్యతనిచ్చామని ఈఓ లవన్న తెలిపారు. నల్లమలలోని పెద్దచెరువు, నాగలూటి, వెంకటాపురం, బీమునికొలను వద్ద భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల 22 నుంచి మార్చి 4 వరకు స్వామివారి అన్ని సేవలు తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. రెండు వందల రూపాయల టికెట్ల ఉచిత దర్శనం టికెట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని అయన వెల్లడించారు. బ్రహ్మోత్సవాల కు వచ్చే భక్తులు తప్పనిసరిగా ఆన్లైన్లో టికెట్లు బుకింగ్ చేసుకొని, కొవిడ్ నిభందనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వికలాంగులకు, వృద్దులకు, చంటిబిడ్డల తల్లులకు ప్రత్యేక క్యూలైన్లు, ప్రత్యేక లడ్డు ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలరి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఈఓ పేర్కొన్నారు.

## మరింత లోతుగా టాలీవుడ్ డ్రగ్స్

హైదరబాద్ ఫిబ్రవరి 11 టాలీవుడ్ డ్రగ్స్ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయాలని డిసైడైంది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు వివరాల కోసం ఎక్సైజ్ శాఖకు మరోసారి ఈడీ లేఖ రాసింది. నిందితులు, సాక్షుల వాంగ్మూలాలు, కాల్ డేటా, డిజిటల్ రికార్డులు ఇవ్వాలని లేఖలో కోరింది ఈడీ. వివరాలు, డాక్యుమెంట్లు ఇవ్వడం లేదని ఇప్పటికే హైకోర్ట్‌కు తెలిపింది. దీంతో కేసుకి సంబంధించి రికార్డులన్నీ ఇవ్వాలని హైకోర్ట్ ఆదేశించింది. ఈడీ దరఖాస్తు చేస్తే తమ వద్ద సమాచారం, పత్రాలు ఇవ్వాలని డ్రగ్స్ కేసులను విచారణ చేస్తున్న కోర్టులను కూడా ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. డ్రగ్స్ యువతను అతలాకుతలం చేస్తున్నాయని.. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎన్?ఫోర్స్? మెంట్ డైరెక్టరేట్?కు సహకరించాలని తెలిపింది. డ్రగ్స్ కేసు విచారణకు ఈడీ సరైన సంస్థేనని ధర్మాసనం అభిప్రాయపడింది. దర్యాప్తునకు అవసరమైన వివరాలు, డాక్యుమెంట్స్ ఇవ్వకపోతే.. మళ్లీ తమను సంప్రదించవచ్చునని ఈడీకి హైకోర్టు సూచించింది. ఈ క్రమంలోనే ఎక్సైజ్ శాఖకు మరోసారి ఈడీ లేఖ రాసింది. టాలీవుడ్ డ్రగ్స్ కేసుతో పాటు డ్రగ్ పెడ్లర్ టోనీ వ్యవహారంపైనా ఈడీ ఫోకస్ పెట్టింది. నైజీరియాకు టోనీ పెద్ద మొత్తంలో నిధులు మళ్లించినట్టు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. ఆ వివరాలకు సంబంధించి కూపీ లాగే పనిలో పడింది. అలాగే టోనీ అనుచరులు, సహచరులతో పాటు వ్యాపారవేత్తల్ని విచారిస్తే మరిన్ని నిజాలు బయటకు వస్తాయని ఈడీ భావిస్తోంది.

## కరోనా కేసులు తగ్గినా... వైసీపీ అక్రమ కేసులు తగ్గడం లేదు

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ




అమరావతి రాష్ట్రంలో కరోనా కేసులు తగ్గినా వైసీపీ ప్రభుత్వ అక్రమ కేసులు మాత్రం తగ్గడం లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల్ని, తప్పుల్ని పశ్నించినందుకే టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబుపై తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేశారని అన్నారు. ఎన్నికల అఫడవిట్‌లో బి.కామ్ పూర్తి చేసినట్టు అశోక్ బాబు ఎక్కడా చెప్పలేదని, రాజకీయ కుట్రతోనే అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు.పీఆర్సీఅంశంలోఉద్యోగులకుచేసినమోసం, అన్యాయంపై ప్రభుత్వ తీరును ఎండగట్టినందుకు ఆయనపై కక్ష్యసాధి స్తున్నారన్నారు. ఉద్యోగులకు న్యాయం చేయమంటే అక్రమ కేసులు పెడతారా? ఇదేం పాలన అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పద్ధతి మార్చుకుని పాలన సాగించకపోతే ప్రజల చేతిలో తగిన మూల్యం చెల్లించక తప్పదని పంచుమర్తి అనురాధ హెచ్చరించారు.

# బాబు స్పీడు తగ్గిందా...

విజయవాడ, ఫిబ్రవరి11, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గతంలో ఉన్న స్పీడ్ తగ్గింది. ఇటీవల ఆయన కేవలం పార్టీ కార్యాలయానికే పరిమితమవుతున్నారు. ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేయడం లేదు. ఆయన తీరు పార్టీ నేతలకే అర్థం కాకుండా ఉంది. సాధారణంగా చంద్రబాబు రాజకీయాల్లో వేగంగా ఉంటారు. వయసుతో సంబంధం లేకుండా ఆయన పర్యటనలు ఉంటాయి. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేంత వరకూ ఆయన పర్యటించినా అలసిపోయినట్లు చూసింది లేదని సీనియర్ నేతలే చెబుతారు. అలాంటి చంద్రబాబు గత కొద్ది రోజులుగా యాక్టివ్ గా లేరనిపిస్తుంది. పార్టీ కార్యాలయంలోనే సమీక్షలు చేస్తూ కాలం నెట్టుకొస్తున్నట్లే కనిపిస్తుంది. నెల రోజుల క్రితం కుప్పం పర్యటనకు వెళ్లి వచ్చిన చంద్రబాబు ఆ తర్వాత కేంద్ర కార్యాలయానికి లేకుంటే ఉండవల్లిలోని తన నివాసానికి పరిమితమయి పోయారు. కోవిడ్ అనుకోవడానికి కూడా లేదు. కరోనా పరిస్థితులు బాగా తగ్గుముఖం పట్టాయి. అన్ని కార్యక్రమాలు యధాతథంగానే జరుగుతున్నాయి. నిజానికి చంద్రబాబు ఎన్నికలు ఫలితాలు వచ్చిన వెంటనే జిల్లాల పర్యటనలకు సమీక్షల పేరిట చుట్టిరావాలని భావించారు. ఇక చంద్రబాబు నిర్ణయాలు కూడా ఇటీవల కాలంలో తప్పుదారి పడుతున్నాయి. ఆయన అంచనాలు ఫెయిలవుతున్నాయి. రాజవొమ్మింగిలో ఐదుగురు గిరిజనులు కల్తీకల్లు తాగి మరణించారని హడావిడిగా నిజనిర్ధారణ కమిటీ వేశారు. ప్రభుత్వం మద్యం పాలసీ వల్లనే ఐదుగురు గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. చివరకు వచ్చేసరికి అది విషప్రయోగంగా నిర్ధారణ అయింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబు కొంత వయసు మీరడంతో నిర్ణయాలను కూడా సరిగా తీసుకోలేక పోతున్నారన్న కామెంట్స్ పార్టీ నుంచే విన్పిస్తున్నాయి.



కొత్త జిల్లాల ఏర్పాటు దగ్గర నుంచి ఉద్యోగుల సమ్మె విరమణ వరకూ చంద్రబాబు కొంత సంయమనం పాటిస్తూ వస్తున్నారు. గతంలో ఉన్నట్లుగా ఫెరోషియస్ గా వెళ్లడం లేదు. పార్టీ నేతలను తొలుత యాక్టివ్ చేసేందుకే చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని కొందరు సీనియర్ నేతలు చెబుతున్నప్పటికీ, చంద్రబాబు మునుపటిలా యాక్టివ్ గా లేకపోవడానికి కారణాలున్నాయంటున్నారు. రెండేళ్ల ముందునుంచే ఎనర్జీ, నిధులను వేస్ట్ చేసుకోవడం ఎందుకన్న ధోరణిలో ఆయన ఉన్నారు. ఇప్పుడు లేవనెత్తిన సమస్యలు కూడా ఎన్నికల సమయానికి మరుగున పడతాయని అందుకే పర్యటనలు చేయడం వృథా అని చంద్రబాబు భావించి పర్యటనలకు దూరంగా ఉన్నారని చెబుతున్నారు.

## కన్నుల పండుగగా సాగిన లూర్దుమాత మహోత్సవం

కడప పదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించే తల్లి లూర్దుమాత అని, కడప ఆపోస్తోలిక పాలన అధికారి, శ్రీ శ్రీ శ్రీ మహఘన బిషప్ గాలి బలి, కడప పీఠాధిపతులు, మరియాపురం లో వెలసిన లూర్దుమాత మహోత్సవంలో దివ్యబలిపూజ సమర్పించి, విశ్వాసుల నుద్దేశించి వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మరియ తల్లి ఎలిజబెత్అమ్మను దర్శించుట ఆమెకు ఏలాగు ప్రాప్తించేనానగా! ఆమె విశ్వాసము ద్వారానే మరియ తల్లి ఆమె చెంతకు చేరి ఆమెకు సేవలు చేసిందని తెలిపారు. మరియ తల్లి మనందరికీ సేవలు అందించటానికి తల్లి ఉన్నదని, అందుకే తరతరముల వారు ఆమెను ధన్యురాలిని గా పిలవబడుతున్నది అని ఆయన తెలిపారు. మరియ తల్లి కి తమ పిల్లలకు ఎప్పుడు ఏ అవసరం తీర్చాలనో తనకు బాగా తెలుసునని ఆ కాలం ఆ సమయం వచ్చే వరకు వేచి చూడక తప్పదని అన్నారు, అంతవరకు నీ అవసరాల కోసం ఎడతెగక ప్రార్థించమని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన జీవితాల్లో మార్పు అత్యంత అవసరం పాత జీవితాన్ని వదిలిపెట్టి నూతన జీవితాన్ని శాంతి సమాధానం ప్రేమ అనురాగాలతో నూతన జీవితంప్రారంభించిన ఎడల, తల్లి దయ వరములు దండిగా మెండుగా మనపై మన కుటుంబాలపై వస్తాయని తెలిపారు. పూజ ప్రారంభంలో బిషప్ గారికి గణ స్వాగతం తో విచారణ గురువులు ఆహ్వానించారు. పాటలు పీఠం అలంకరణ, సెయింట్ మేరీస్ క్రెతిడల్ చర్చి గాయక బృందం భక్తి పాటలను ఆలపించారు. కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ బిరుసు రాజా, సహాయ గురువులు ప్రభు కుమార్, ఫాదర్ జయప్రకాష్ రెడ్డి, ఫాదర్ రూపేష్, ఫాదర్ మనోహర్, ఫాదర్ అంథోని రెడ్డి, ఫాదర్ బాలశౌరి, జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో గురువులు హాజరయ్యారు. అనంతరం చర్చి కమిటీ సభ్యులు, మరియాపురం విశ్వాసులు బిషప్ గారికి గజమాలతో సత్కరించి సన్మానించారు.

# అనంతలో నాలుగు జిల్లాల డిమాండ్లు

అనంతపురం, ఫిబ్రవరి11, హిందూపురం నిరసనలతో హోరెత్తుతోంది.. ధర్మవరం.. నిరాహారదీక్షలతో దద్దరిల్లుతోంది.. పెనుకొండ మౌన దీక్షలతో మరో ఉద్యమం రాజేస్తోంది.. గుంతకల్లు ఆందోళనలతో గర్జిస్తోంది. వీటిన్నంటికీ కారణం ఒక్కటే.. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న జిల్లాల విభజన నిర్ణయం. మొదట్లో ఆల్ హ్యాపీస్ అన్నట్టుగానే కనిపించినా.. తాజాగా ఒక్కో రోజు ఒక్కో ప్రాంతంలో దీనిపై ఉద్యమాలు మొదలవుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలు అధికారపార్టీ నేతలను కౌంటర్ చేస్తూ ఉద్యమంలోకి దిగడంతో మంత్రి, ఎమ్మెల్యేలు డిఫెన్స్ లో పడిపోతున్నారు..హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ గర్జిస్తున్నారు.. ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ తగ్గేదే లేదంటున్నారు.. గుంతకల్లులో రాజకీయ పార్టీలు కదం తొక్కుతున్నాయి.. పెనుకొండలో ప్రజా సంఘాలు దీక్షలతో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో పరిస్థితి గురించి నాలుగు ముక్కల్లో చెప్పాలంటే ఇదీ పరిస్థితి. ప్రభుత్వం ఇటీవల జిల్లాల విభజన నిర్ణయం తీసుకుంది. రెండు రాష్ట్రాల్లో అతి పెద్ద జిల్లాగా ఉన్న అనంతను విభజించడంపై అంతా సంతోషం వ్యక్తం చేశారు. అందునా ఎన్నో సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేసిన సత్యసాయి పేరుతో పుట్టపర్తి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. కానీ రెండు రోజులు అయ్యాక హిందూపురం కేంద్రంగా ఉద్యమం మొదలైంది. పార్లమెంట్ కేంద్రమైన హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయకపోవడం ఏంటన్న ప్రశ్న వినిపించింది. అంతే కాదు జిల్లాలో పెద్ద పట్టణం, పారిశ్రామికరణ పరంగా చాలా డెవలప్‌మెంట్ ఉన్న ప్రాంతమని అక్కడి ప్రజల వాదన. ఈ ఉద్యమం మెల్లాగనే కనిపించినా.. ఇందులో ఎమ్మెల్యే బాలకృష్ణ ఎంటర్ కావడంతో ఇది రాష్ట్రంలో పెద్ద సమస్యగా మారింది.హిందూపురంలో దీక్ష చేపట్టిన బాలకృష్ణ భారీ ర్యాలీతో కదం తొక్కారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, అవసరమైతే సీఎం ని కూడా కలుస్తామని స్పష్టం చేశారు. అంతేకాదు ఇంకా అవసరమైతే రాజీనామా కూడా చేస్తామని హెచ్చరించారు. ఇదే పెద్ద సమస్యగా మారితే.. ధర్మవరం కేంద్రంగా మరో ఉద్యమం మొదలైంది. తెలుగు రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూ డివిజన్ గా ధర్మవరం ఉంది. అయితే కాలక్రమేణా ఇందులో మండలాలు వేరే కొత్త రెవెన్యూ డివిజన్లలోకి మారిపోయాయి. ఇప్పుడు జిల్లాల విభజనతో కేవలం నాలుగు మండలాలు మాత్రమే మిగిలాయి. అందుకే ప్రభుత్వం వాటిని పుట్టపర్తి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి అందులో కలిపేశాయి. అంటే ధర్మవరం రెవెన్యూ డివిజన్ రద్దైనట్టు అన్నమాట. దీంతో పరిటాల శ్రీరామ్ రంగంలోకి దిగారు. ధర్మవరం డివిజన్ కోసం భారీ ర్యాలీ నిర్వహించి.. నిరాహార దీక్ష చేప్టటారు. అలాగే జిల్లా కలెక్టర్ ని కలసి వినతి పత్రం కూడా అందజేశారు. అక్కడితో ఆగలేదు. సీఎం జగన్ కు లేఖ రాశారు. లేఖలో సున్నితమైన పదజాలంతో ఘాటుగానే సీఎంకి ప్రశ్నలు సంధించారు శ్రీరామ్.ఒకచోట ఏమో జిల్లా కేంద్రం కోసం.. మరోచోట ఏమో రెవెన్యూ డివిజన్ కోసం.. పోరాటాలు జరుగుతుంటే.. మరో రెండు ప్రాంతాల్లో కూడా జిల్లా కేంద్రం కోసం ఉద్యమం మొదలైంది. విజయనగర రాజుల రెండో రాజధానిగా పేరుగాంచిన పెనుకొండను శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని చాలా రోజున నుంచి ప్రతిపాదన ఉంది. ఇందుకోసం పెనుకొండ జిల్లా సాధన సమితి కూడా ఏర్పడింది. అయితే హిందూపురం ప్రాంతంలో ఉద్యమం మొదలు కావడంతో కాస్త గ్యాప్ తో పెనుకొండ కూడా ఇప్పుడు జిల్లా సాధన ఉద్యమం మొదలైంది. పెనుకొండ సమీపంలోని వైజంక్షన్ వద్ద శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం ఎదుట పర్యాటక పోరాట కమిటీ ఆధ్వర్యంలో పెనుకొండను శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా ప్రకటించాలని 100 గంటల మౌనదీక్షను చేపట్టారు. దీనికి పెద్ద ఎత్తున రాజకీయ, ప్రజా సంఘాల నుంచి మద్దతు లభిస్తోంది. పెనుకొండతో పాటు గుంతకల్లును కూడా జిల్లాను చేయాలని పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన బాట పట్టారు. ప్రతి పట్టణంలో ఎక్కడో ఒక చోట నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి.ఇలా మొత్తం నాలుగు ప్రాంతాల్లో జరుగుతున్న ఉద్యమాలకు టీడీపీ నేతలు టీడీపీ నేతలే లీడ్ చేస్తున్నారు. దీంతో హిందూపురంలో వైసీపీ నేత ఇక్బాల్, పెనుకొండలో మంత్రి శంకర్ నారాయణ, ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, గుంతకల్లులో వై.వెంకట్రామిరెడ్డి డిఫెన్స్ లో పడిపోయారు. ఇటు ఆ ఉద్యమాలు మద్దతు పలకలేదు. అలా అని వారి డిమాండ్ తప్పు అని కూడా అనలేరు. మొత్తం మీద జిల్లా రగడ, రెవెన్యూ డివిజన్ రద్దు అంశాలు అధికార పార్టీ పార్టీ నాయకులతో పెద్ద తలనొప్పిగా వయారాయి.

## రోడ్డు ప్రమాదంలో నవ వధువులకు గాయాలు

విజయవాడకృష్ణాజిల్లా గుడివాడ గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో నవ జంటకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. గురువారం రాత్రి కాకినాడలో పెళ్లి జంట ఆదిత్య, శ్రావణి వివాహం ముగించుకొని కుటుంబ సభ్యులతో కలిసి మచిలీపట్నం వస్తున్నారు. కౌతవరం గ్రామం వద్ద మంచు కారణంగా రోడ్డు సరిగా కనపడక పెళ్లి కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పంట కాల్వలో బోల్తా కొట్టింది. పెళ్లి జంట స్వల్ప గాయాలతో బయటపడింది. కారులో ఇతర కుటుంబ సభ్యులకు గాయాలు అయ్యాయి. కాళ్లపారాణి ఆరకముందే ప్రమాదం జరగడంతో కుటుంబసభ్యులు షాక్ కు గురైయారు. గాయపడినవారిని మచిలీపట్నం తరలించారు.

## ఆదివారంనుంచి జైల్ భరో అందోళన

విశాఖపట్నం స్టీల్ప్లాంట్ పరిరక్షణ ఉద్య మానికి ఈ నెల 12తో ఏడాది పూర్తవు తున్న సందర్భంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వంపై మరో ఉద్యమ పోరాటా నికి కార్మిక సంఘాలు సిద్ధమవు తు న్నాయి.విశాఖ ఉక్కు అమ్మకాన్ని తక్ష ణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేసేలా అన్ని కార్మిక,రాజకీయ సంఘా లను ఏకం చేస్తున్నారు.జెఎసి ఆధ్వర్యాన జివియంసి గాంధీ విగ్రహం వద్ద నుండి టూ టౌన్ పోలీస్‌స్టేషన్ వరకు ప్రదర్శ నగా వెళ్లి అక్కడ జైల్ భరో నిర్వహిస్తా మని చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు, విద్యార్థులు, యువజనలు, మహిళలు అన్ని తరగతుల వారు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయ డం ద్వారా మోడీ ప్రభుత్వ కళ్ళు తెరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉక్కు పరిరక్షణ ఉద్యమం కోవిడ్ విపత్కర పరిస్థితుల్లోనూ ఆగలేదన్నారు. ప్రజల ప్రయోజనాలకన్నా కార్పొరేట్ల ప్రయోజ నాలకే మోడీ ప్రభుత్వం ప్రాధాన్యతని స్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ అమ్మకం తమ విధానమని నిస్సిగ్గుగా ప్రకటించిందన్నారు. ఈ స్థితిలో ప్రభు త్వరంగ రక్షణ పోరాటాన్ని ప్రజాఉద్య మంగా మలిచేందుకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, సంఘాల జెఎసి నిర్ణయించాయని తెలి పారు. దీనిలో భాగంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమం కొనసాగుతోం దన్నా రు.ఈ ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొడతామని చెబుతున్నారు

## వైభవంగా లూర్దు మాత ఉత్సవాలు

కడప ఫిబ్రవరి11 పదేపదే అడిగిన సహాయం చేయని రోజుల్లో, అడగకముందే మన అవసరాలను తెలుసుకొని, ఎప్పటికప్పుడు మన కోసం స్పందించే మాత, లూర్దుమాత అని, డాన్ బోస్కో ఐ టి సి ఫాదర్స్ లూర్దుమాత ఉత్సవాలలో తొమ్మిదవ రోజు వారు ఉపదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మరియ తల్లి, మన అవసరాలను మన కంటే ముందుగా తల్లి స్పందించి, వాటిను తీరుస్తుంది అనడానికి ఖానాపల్లె వివాహమై ఒక ఆదర్శం అని వారు తెలిపారు. వివాహ ఇందులో ద్రాక్ష రసమును కొరత ఏర్పడినప్పుడు, ఆ తల్లిని ఎవరూ అడుగాకపోయినకానీ, వారి అవసరాలను తెలుసుకున్న మరియ తల్లి, తన కుమారుని ద్వారా నీటిని దాక్షారామము గా మార్చి, వారి అవసరాలను తీర్చినది తల్లి అని వారు గుర్తు చేశారు. నిండు చూలలైన ఎలిజబెత్ నమ్మకు, సేవ చేయడం కోసం, తల్లి స్పందించి, తనకు సేవలు చేసిందని వారు తెలిపారు. క్రీస్తు ప్రభువు మరణించి ఉత్థానం అయిన తర్వాత, తన శిష్యులు చెల్లా చెదురు అవుతున్న సందర్భంలో, మరియ తల్లి స్పందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి వారిని సువార్తికులుగా, క్రీస్తుకు సాక్షులుగా నిలిపిందని అని వారు అన్నారు. నాటి నుండి నేటి వరకు మరియతల్లి మన అవసరతలు తీరుస్తూ వస్తుందని వారు తెలిపారు. ఎవరి కోసం వారు జీవిస్తున్న ప్రస్తుత రోజులలో ఇతరుల బాగోగుల కోసం వారి బిడ్డల ద్వారా స్పందించి7 వారికి మేలైన సహాయం చేయుటకు ముందుకు పంపుతున్నది మరియతల్లి అని, వారు అన్నారు. ప్రతి ఒక్కరూ తల్లి చెంతకు చేరి తల్లి దీవెనలు పొందాలని వారు కోరారు. పూజా ప్రారంభంలో తేరు ఊరేగింపు మరియాపురం పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ సామాజిక దూరంతో, జపాలతో, భక్తి గీతాలతో తేరు ఊరేగింపు సాగినని తెలిపారు. పూజ అనంతరం భక్తి పాటలకు నృత్య పోటీలు నిర్వహించి, వారికి బహుమతులు ప్రదానం చేశారు. రేపు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు, ×శ్రీ శ్రీ శ్రీ మహా ఘన గాలి బాలి పీఠాధిపతులు అపోస్తులిక పాలన అధికారి గారిచే దివ్యబలిపూజ సమర్పించబడును.పూజా కార్యక్రమంలో పాల్గొన్నవారు విచారణ గురువులు ఫాదర్ బిరుసు రాజా, సహాయక గురువులు ఫాదర్ ప్రభు కుమార్, ఫాదర్ జయప్రకాష్ రెడ్డి.ఫాదర్ అంథోని రెడ్డి, ఫాదర్ టి.బాలరాజు, ఫాదర్ కిషోర్, ఫాదర్ చల్ల మనోహర్, ఫాదర్ సుధాకర్, ఫాదర్ సతీష్, ఫాదర్ రూపేష్, ఫాదర్ బాల సుందరం, ఫాదర్ అనిల్, పాటలు,తెరు పీఠం అలంకరణ, దివ్య కారుణ్య సంఘం వారు భక్తి గీతాలను ఆలపించారు.

# సిక్కోలు జిల్లా టీడీపీ నేతల కోల్డ్‌వార్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 11, ( అధికారం కోల్పోయినా అక్కడి నేతల్లో మార్పు రావడంలేదా? ఆధిపత్య పోరుతో పార్టీ ప్రతిష్ట మంటగలుపుతున్నారా? కీలక నేతలే సొంతగూటిలో చీలికలకు కారణమా? పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అవుతున్నా సొంత లాభానికే మొగ్గు చూపుతున్నారా? ఎవరా నాయకులు.. తెరవెనక వేస్తున్న ఎత్తుగడలేంటి?టీడీపీ కంచుకోట సిక్కోలు జిల్లా. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఇక్కడి ప్రజలు పార్టీకి అండగా ఉండి.. మెజార్టీ స్థానాలు కట్టబెడుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గాలిలోనూ ఒక ఎంపీ.. ఇద్దరు ఎమ్మెల్యేలు టీడీపీ నుంచి గెలిచారు. ఇంకొన్నిచోట్ల స్వల్ప ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థులు ఓడిపోయారు. పార్టీకి గట్టిపట్టున్న శ్రీకాకుళం జిల్లాపై చంద్రబాబు కూడా అంతే ప్రేమను చూపిస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా.. లేకున్నా.. స్థానిక నేతలకు ప్రాధాన్యం తగ్గడం లేదు. ఏపీ టీడీపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఇద్దరు నాయకులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే. ప్రస్తుత ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, గత అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావు ఇద్దరూ జిల్లాలో రాజకీయంగా బలం ఉన్న నాయకులే. అయితే కష్ట సమయంలో పార్టీని గాడిలో పెట్టాల్సిన ఈ ఇద్దరు నేతల మధ్య కోల్డ్ వార్ నడుస్తోందట.అచ్చెన్న, కళావెంకట్రావుల మధ్య టామ్ అండ్ జెర్రీ పోరాటం టీడీపీకి కూడా తలనొప్పిగా మారిందట. ఎప్పటి నుంచో ఇద్దర మధ్య ఆధిపత్యపోరు ఉన్నా.. ప్రస్తుతం అది ముదురుపాకన పడినట్టు తమ్ముళ్ల టాక్. జిల్లా రాజకీయాలను తన కనుసన్నల్లో నడపాలని అచ్చెన్న తెరవెనక పావులు కుదుపుతున్నారట. అవే పార్టీలో దుమారం రేపుతున్నట్టు సమాచారం. అధికారపార్టీ వర్సెస్ విపక్ష పార్టీగా ఉండాల్సిన రాజకీయం.. సొంతపార్టీ నేతలు ఒకరిపై ఒకరు చెక్ పెట్టుకునేలా ఉందట.ప్రతిపక్షంలో ఉన్న పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు నేతలు కృషి చేయాలి. బలాన్ని పెంచుకునేందుకు గట్టిగా పోరాడాలి. దూరమైన వర్గాలను కూడదీసుకోవాలి. ప్రత్యర్థి పార్టీ గట్టిగా ఉన్నప్పుడు విపక్ష పార్టీ నేతలు ఐక్యంగా పనిచేయాలి. ఇదే దిశగా కేడర్ ఆలోచిస్తున్నా.. పార్టీ పెద్దల్లో ఆ ఆలోచన లేదట. అంతర్గత కుమ్ములాటలకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారట. కొందరు కీలక నేతలను టార్గెట్ చేస్తూ వెనక గోతులు తవ్వుతున్నారట. ఎచ్చెర్ల, పాలకొండ, శ్రీకాకుళం, రాజాం నియెజకవర్గాలలో పార్టీ బాధ్యులుగా ఉన్నవారికి అచ్చెన్న ఎసరు పెడుతున్నట్టు కళావర్గం ఆరోపిస్తోంది. రాజాం మినహా మిగతాచోట్ల ఉన్న పార్టీ ఇంఛార్జ్‌లు కళావెంకట్రావు అనుయాయులుగా ముద్ర ఉంది.ఈ రివర్స్ పాలిటిక్స్ కొనసాగినంత కాలం టీడీపీ జిల్లాలో కుదటపడదని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. పార్టీలో అంతర్గత సమస్యలను పరిష్కరించాల్సిన అచ్చెన్నాయుడే.. జిల్లాలో సమస్యగా మారారన్నది ప్రత్యర్థి వర్గం ఆరోపణ. అచ్చెన్న అనుచరులే పలు నియోజకవర్గాల్లో గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తున్నా ఆయన వారించడం లేదన్నది తమ్ముళ్ల మాట. మరి.. జిల్లాలో పరిస్థితిని చక్కదిద్దేందుకు చంద్రబాబు చొరవ చూపిస్తారో.. ఎప్పటిలా నాన్చుతారో చూడాలి.

# ఆలీకి ఎంపీ సీటు..?



విజయవాడ, ఫిబ్రవరి 11, ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో జరిగిన టాలీవుడ్ ప్రముఖుల భేటీతో మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది. గతకొన్ని నెలలుగా ఏపీలో సినిమా టికెట్లపై నెలకొన్ని సందిగ్ధతకు గురువారంతో ఫుల్‌స్టాప్ పడినట్లేనని భేటీ హాజరైన వారంతా తెలిపారు. ఇక సీఎంతో జరిగిన ఈ భేటీలో చిరంజీవి, మహేష్‌బాబు, ప్రభాస్, కొరటాల శివతో పాటు మరికొందరు ప్రముఖులు పాల్గొన్న విషయం తెలిసిందే. అయితే ఇదే సమయంలో ఈ భేటీకి నటుడు అలీ కూడా హాజరుకావడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గత ఎన్నికల్లో అలీ వైసీపీకి మద్ధతుగా ప్రచారం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ మోహన్ రెడ్డి, అలీకి ప్రభుత్వంలో స్థానం కల్పించనున్నారని వార్తలు వచ్చాయి. అయితే దీనిపై ఎలాంటి ప్రకటన రాలేదు.ఇదిలా ఉంటే తాజాగా సీఎంతో జరిగిన భేటీతో ఇప్పుడు అలీ రాజ్యసభ సీటు అంశం మరోసారి చర్చకు వచ్చింది. త్వరలో ఏపీలో 4 రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో ఒక స్థానం మైనార్టీ అభ్యర్థికి కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. సీఎం అలీవైపు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. భేటీ ముగిసిన తర్వాత సీఎం జగన్ అలీతో ప్రత్యేకంగా మాట్లాడి.. మరో వారం రోజుల్లో మనం మరోసారి కలుద్దామని ప్రత్యేకంగా చెప్పారని తెలుస్తోంది. దీంతో అలీ రాజ్యసభ వెళ్లనున్నాడన్న వార్తలకు బలం చేకూరినట్లైంది. మరి అలీ నిజంగానే రాజ్యసభకు వెళ్లనున్నారా.? లేదా తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.ఇదిలా ఉంటే అలీని రాజ్యసభకు పంపించాలని కోరుతూ అలీ మద్ధతు దారులు పెట్టిన కొన్ని పోస్టులు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. మైనారిటీ ప్రజల గురించి ఆలోచిస్తూ వారి కోసం కష్టపడే అలీ రాజ్యసభకు వెళితే బాగుంటుందని.. త్వరలో ఖాళీకానున్న 4 రాజ్యసభ స్థానాల్లో ఒక స్థానాన్ని అలీకి కేటాయించి, చట్ట సభకు పంపించాలంటూ ముఖ్యమంత్రిని కోరుతూ అలీ మద్దతు దారుల పేరుతో కొన్ని పోస్టులు వైరల్ అవుతోన్న నేపథ్యంలో ఈ వార్త బయటకు రావడం అందరి దృష్టిని ఆకర్షించింది.

# లక్ష్యం గొప్పదిగా ఉండాలి

## జిల్లా ఎస్పీ సిహెచ్. సుధీర్ కుమార్ రెడ్డి

కర్నూలు ఫిబ్రవరి 11, ( విభారె) కర్నూలు లో శుక్రవారం కె.వి.ఆర్ కళాశాలలో మూడవరోజు దీక్షారంబ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జిల్లా ఎస్పీ.విద్యార్థులు తమ ఇష్టమైన రంగాన్ని ముందుగానే ఎంచుకొని ఆ దిశలో మూడేళ్ళ దీక్షతో కృషిచేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ సిహెచ్. సుధీర్ కుమార్ రెడ్డి అన్నారు. కర్నూలు నగరంలోని కె.వి.ఆర్ కళాశాలలో మూడవరోజు దీక్షారంబ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై డిగ్రీ ప్రథమ సంవత్సరపు విద్యార్థులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడారు. లక్ష్యం గొప్పదిగా ఉండాలన్నారు . మంచి లక్ష్యం వైపు స్థిరంగా నడుస్తున్నప్పుడు దారులు అనేకం కనిపిస్తాయన్నారు . ఫలితం వైపు చేరుకుంటామన్నారు . మహిళా విద్యార్థులు తాము ఏమైనా సాధించగలరని , తమను తాము ఎప్పుడూ తక్కువగా అంచనా వేసుకోరాదన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అనేక రంగాల్లో, వృత్తులలో, ఉద్యోగాలలో రాణిస్తున్నారని విపులంగా విద్యార్థులకు తెలిపారు . కాలక్షేపంతో గడిపతే విద్యార్థులు నష్టపోతారని , విద్యార్థి కష్టపడి చదవటమనేది ఇష్టంగా చేసినప్పుడే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. కళాశాల ప్రధానాచార్యులు ఇందిరి శాంతిగారు మాట్లాడారు. విద్యార్థికి చిత్తశుద్ధి ముఖ్యమని , మనసు మాట ,క్రియ అన్నీ లక్ష్యమే కావాలని విద్యార్థులకు హితవు తెలిపారు.ఈ కార్య క్రమంలో వీరాచారి వైస్ ప్రిన్సిపాల్ గారు పరీక్షల విభాగం గురించి తెలిపారు.సూపర్ న్యూమర్ ప్రిన్సిపల్ రాజేంద్రమమార్ గారు క్రమశిక్షణ , వినయం , శ్రద్ధ గొప్పవని తెపారు . మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా మాథ్స్ విభాగం, బి.ఏ విభాగం విద్యార్థులకు తగిన విద్యా , ఉపాధి రంగాల్లో , భోధనాంశాల్లో సంబంధిత అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అనేక అంశాలపై సందేహాలను, సలహాలను జిల్లా ఎస్పీ గారిని అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. ఫరీదా, డా. ఇంద్రావతి, డా పరిమళ, శ్రీమతి శోభ, డా. రజని , డా. గిరిజా రాణి, డా. ఇర్ఫానా, డా. తలక్ పర్వేన్, డా . జయలక్ష్మి ,విజయలక్ష్మి, రాద్రావమణి, ఎన్సీసి సునీత మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు . యన్ సీ సీ . సునీత కెవిఆర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది కపట మనస్తత్వం

విజయవాడ, ఫిబ్రవరి 11, ( విభారె) తెలుగు సినీ ప్రముఖులు–ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భేటీపై సంచలన వ్యాఖ్యలు చేశారు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్? మంగళగిరిలో ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం వైఎస్ జగన్‌రెడ్డిది విచిత్ర ధోరణి.. కపట మనస్తత్వం అంటూ మండిపడ్డారు.. సమస్యను సృష్టిస్తారు? తానే పరిష్కరిస్తానని ప్రచారం చేసుకుంటారని ఎద్దేవా చేసిన ఆయన.. సినీ ప్రముఖుల్ని పిలిచి పబ్లిసిటీ స్టంట్ చేశారని సెటైర్లు వేశారు.. సినీ ప్రముఖుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుడి పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించిన నాదెండ్ల? సినీ పరిశ్రమను విశాఖకు రమ్మని పిలుస్తున్న ముఖ్యమంత్రికి అమరావతి గుర్తుకు రాలేదా? అంటూ నిలదీశారు.

# ఏపీ రాజధాని మాయం

విజయవాడ, ఫిబ్రవరి 11,( విభారె) ఇండియా రాజధాని ఏది అంటే టక్కున ఢిల్లీ అని చెబుతారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాల రాజధానుల గురించి అడిగినా.. విద్యార్థులు అంతే స్పీడ్‌లో ఆన్సర్ ఇస్తారు. కానీ, ఏపీ విషయానికి వచ్చే సరికి మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా మారింది. ఏపీ రాజధాని ఏది? అంటే మాత్రం సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొంది. విద్యార్థులే కాదు.. ఆ పాఠాలు బోధించే ఉపాధ్యాయులు కూడా చెప్పలేని పరిస్థితి ఉంది. అంతెందుకు రాష్ట్ర ప్రభుత్వానిదీ అదే పరిస్థితి అని చెప్పొచ్చు. అందుకేనేమో ప్రభుత్వం కూడా పాఠ్యపుస్తకాల్లో ఏపీ రాజధానికి సంబంధించి వివరాలను ఎగ్గొట్టింది. అవును.. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి 2020–21కి గానూ కొత్త పాఠ్యపుస్తకాలను ముద్రించింది. అయితే, నాలుగో తరగతి 'మన ప్రపంచం' పాఠ్యపుస్తకంలో ముద్రించిన ఇండియా మ్యాప్ నుంచి ఏపీ రాజధాని మాయమైంది. ఈ పాఠ్యపుస్తకాల్లో ఇండియా మ్యాప్‌ను, రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లను కూడా ముద్రించారు. కానీ, ఏపీ విషయంలో పరిస్థితి భిన్నంగా మారింది. ఏపీ మ్యాప్ వద్దకు వచ్చే సరికి కేవలం ఆంధ్రప్రదేశ్ అని మాత్రమే రాసి సరిపెట్టారు. రాజధాని ఏంటో పేర్కొనలేదు. దీన్ని ఫోటో తీసిన కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పుడది వైరల్‌గా మారింది. ఇదీ రాష్ట్ర పరిస్థితి అంటూ నిట్టూరుస్తున్నారు. ప్రభుత్వానికే క్లారిటీ లేనప్పుడు విద్యార్థులు మాత్రం ఏం చెబుతారంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉంటే.. అన్ని రాష్ట్రాల రాజధానుల పేర్లు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ విషయంలో మాత్రం కేవలం రాష్ట్రం పేరు చెప్పి వదిలేయడంపై ఉపాధ్యాయులు, విద్యావంతుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ మ్యాప్ చూపించి అన్ని రాష్ట్రాలు, రాజధానుల గురించి విద్యార్థులకు చెప్పేటప్పుడు ఏపీ రాజధాని గురించి ఏం చెప్పాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఫిక్స్ చేసింది. ఆ మేరకు రాజధాని నిర్మాణానికి సంబంధించి శిలాఫలకం ఏర్పాటు చేసి ప్రధాని నరేంద్ర మోదీచే శంకుస్థాపన చేయించింది. దాంతో ఏపీ రాజధానిగా అమరావతే ఫిక్స్ అయ్యింది. అయితే, టీడీపీ తరువాత ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్‌కు మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకటించింది. అయితే, రాజధానికి సంబంధించి ఇప్పటికీ అధికారిక ప్రకటన వెలువడక పోవడంతో ఏపీ రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. మరి రాష్ట్ర ప్రభుత్వంపై దీనిపై ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# హర హర మహాదేవ శంభో శంకర

కర్నూలు ఫిబ్రవరి 11, ( విభారె) మానవుడు భగవద్భక్తితో దీక్ష కలిగియుండుట మహత్తరమైన విషయము.కామ క్రోధాది అరిషడ్వర్గములను జయించుటకు,తద్వార సాక్షాత్తు మోక్షమును పొందుటకు దీక్షఉపకరించి మానవుని సన్మార్గమును నడుపును.ఇట్టి దీక్షలలో శివదీక్ష అత్యుత్తమమైనది. ఈ చరాచర జగత్తుకు ఆధారభూతమైన వాడు శివుడనీ,శివ పార్వతులు ఆదిదంపతులని, శివుడు ఆదిగురువని,అన్య దేవతలవలెఅవతారాది స్వరూపములు శివునికి లేవని పురాణములు చెప్పుచున్నవి.అట్టి ఆది దేవుడైన శివుని ఆలంబనగా చేసుకొని దీక్ష బూనుటకై ఇతర దీక్షలన్నియు సహాయపడునని మనముతెలుసుకొనవలెను.జగజ్జనని పార్వతి మొదలు పాండవ మాధ్యముడైన అర్జునుని వరకు ఎందరో శివదీక్షలో తరించినట్లు పురాణములు చెప్పుచున్నవి.ఆది శంకర భగవత్పాదాచార్యులు తమ శివానందలహరిలోని శివుని ఆలంబనగా చేసుకొన్న భక్తి మాధుర్యమునుఎంతగానో కొనియాడిరి.ఇట్టి శివదీక్ష ను మహాశివరాత్రిలో మండల కాలము అనగా నలభై ఒక్క రోజులు ముగియునట్లు ఆచరించుట శ్రేష్ఠము.శైవక్షేత్రములో తలమానికమై దత్తాత్రేయుని మొదలుశంకర భగత్పాదుని వరకు ఎందరో మహర్షులు, మహానుభావులు తపమాచరించిన

## ప్రారంభమైన శివ దీక్షలు

## భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

"శ్రీశైల" మహాక్షేత్రము నందు గల త్రిఫల వృక్షము క్రింద ఈ దీక్షా విరమణ చేయుట మిక్కిలి శ్రేష్ఠము.కనుక శివరాత్రి నాటి లింగోద్భవ కాలము తరువాత ఈ దీక్ష విరమణ చేయుటకు దేవస్థానము వారిచే ఏర్పాట్లు గావింపబడినవి. దీక్షా కాలము:–శివదీక్షను మండలము (41 రోజులు) ఉత్తమమైనది గాను,అర్ధ మండలము (21రోజులు) మధ్యమమైనదిగానుభావించవలెను.ఏ దీక్షయైనను "మహాశివరాత్రి నాడు" దీక్షా విరమణ చేయవలెను.నియమములు:–1.శివదీక్షను స్వీకరించిన వారు స్వయముగా శివభావన కలిగి నిరాడంబరులై చందన వర్ణం (గోధుమ వర్ణం) కల వస్త్రములు ధరించవలెను. 2. అరుణోదయం తపనోదయం,సంగవం, మధ్యాహ్న,సాయ,మర్ధనిశా శివపూజ సమయాషట్ అను రీతిని నిత్యము ఆరుకాలములలో పూజ నాచరించవచ్చును. 3. కామక్రోధాదులను,వినోద కార్యక్రమములను వదిలి పెట్టి వీలైనంత మౌనము పాటించవలెను. 4 అష్టోత్తర శతనామ పూజాదులను చేయుటకు సాధ్యపడనివారు

# ఆదోని రెవెన్యూ డివిజన్ ను జిల్లాగా ప్రకటించాలని బాలనా గిరెడ్డి కి వినతిపత్రం

మంత్రాలయం ఫిబ్రవరి 11, ( విభారె) ఆదోని జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు పార్టీలు అందరూ కలిసి ఆదోని జిల్లా ఏర్పాటుకు తమ వంతు మద్దతు పలకాలని మంత్రాలయం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ.వై. బాలనా గిరెడ్డి గారికి వినతి పత్రంఅందించడం జరిగిందని దానికి వారు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి గౌరవనీయులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన కమిటీ కన్వీనర్ కోదండ, గౌరవ సలహాదారులు దస్తగిరి నాయుడు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డివిజన్ గౌరవ సలహాదారులు పి షేక్షావలి విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాల్గవరోజు కొనసాగుతున్న వీఆర్ఎ రిలే నిరాహారా దీక్షలు

# మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేసిన వీఆర్ఏలు

తుగ్గలి ఫిబ్రవరి 11, ( విభారె) మండలం ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘము రాష్ట్ర కమిటీపిలుపు మేరకు తుగ్గలి మండలం తహసిల్దార్ ముందు శుక్రవారం నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షను తుగ్గలి మండలం వీఆర్ఎల సంఘముఉపాధ్యక్షుడు అధ్యక్షతన కోశాధికారి హపయ్య వీఆర్ఎ లకు పూలమాల వేసి ప్రారంభించారు. వీఆర్ఎల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి,వీఆర్ఎ లకి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చలని డిమాండ్ చేస్తూ మోకాళ్ళ మీద నిల్చొని నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని వారు తెలియజేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో వీఆర్ఏలు శివ, శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, మధు,లక్ష్మన్నతొ పాటు మండలంలోని వీఆర్ఎ లు అందరూ పాల్గొన్నారు.

## అల్లూరు మండలంలో దీన్ దయాల్ వర్ధంతి వేడుకలు

అల్లూరు ఫిబ్రవరి 11అల్లూరు మండలంలో దీన్ దయాల్ వర్ధంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రాయి మస్తానయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయన చితారపతానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలు గురించి మరి సుకొని కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. పై కార్యక్రమంలో జిల్లా పార్లమెంటు కార్యవర్గ సభ్యుడు నక్క దినేష్ అల్లూరు మండల ఉపాధ్యక్షులు గోల్ల సుధాకర్ జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు నిరంజన్ మండల ప్రధాన కార్యదర్శి గోవిందయ్య. నవీన్. బాల మురళి. అశోక్ పాల్గొన్నారు.

# పవన్ సినిమా కోసం అక్కడ భారీ సెట్స్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' చిత్రీకరణ పూర్తయి రిలీజ్ కి రెడీగా వుంది. ఈ నెల మూడవ వారంలో అంటే ఈ నెల 25న రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే రిలీజ్ డేట్ ని కూడా ప్రకటించేశారు. ఈ డేట్ మారుతుందని ప్రచారం జరిగినా .. దీనిపై మేకర్స్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. 25నే వస్తుందని ఇండైరెక్ట్ గా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో ఈ మూవీ తరువాత తను చేస్తున్న 'హరి హర వీరమల్లు'పై దృష్టిపెట్టారు పవన్ కల్యాణ్.క్రిష్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే కొంత భాగం పూర్తయింది. థర్డ్ వేవ్ కారణంగా కొన్ని రోజులు..'భీమ్లా నాయక్'



కారణంగా మరి కొన్ని రోజులు వాయిదా పడుతూ వస్తోంది. ఇంత వరకు జరిగిన షూటింగ్ తో సినిమా 50 శాతానికి మించి చిత్రీకరణ పూర్తయిందని పలు మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో దర్శకుడు క్రిష్ స్పష్టం చేశారు కూడా. పవన్ డేట్స్ ఇస్తే మిగతా షూటింగ్ ని పూర్తి చేస్తానంటూ క్రిష్ చెబుతూ వస్తున్నారు.ఆయన అన్నట్టుగానే పవన్ ఫైనల్ గా 'హరి హర వీరమల్లు' షూటింగ్ కోసం డేట్స్ ఇచ్చేశారు. ఇటీవల తదుపరి షెడ్యూల్ కి సంబంధించిన స్క్రిప్ట్ రీడింగ్ సెషన్ ని పూర్తి చేశారు. ప్రత్యేకంగా పవన్ ని కలిసి చేయబోయే షెడ్యూల్ గురించి దర్శకుడు క్రిష్ వివరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలని కూడా మేకర్స్ మీడియాకు విడుదల చేసిన విషయం తెలిసిందే.ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ మార్చి ఫస్ట్ వీక్ లో ప్రారంభం కాబోతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చురుగ్గా జరుగుతున్నాయి. కోవిడ్ కి ముందు హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో ప్రత్యేకంగా సెట్ లు వేసి కీలక ఘట్టాలని చిత్రీకరించిన క్రిష్ తాజా షెడ్యూల్ కోసం కూడా అక్కడే మళ్లీ భారీ సెట్ లని నిర్మిస్తున్నారు. ఈ షెడ్యూల్ లో కీలక ఘట్టాలని షూట్ చేసి చిత్రీకరణ మొత్తం పూర్తి చేయాలని దర్శకుడు ప్లాన్ చేస్తున్నారట. 17వ శతాబ్దంలోని మొఘల్ సామ్రాజ్య కాలం నేపథ్యంలో సాగే ఈ చిత్ర కథ మొత్తం కోహినూర్ వజ్రం చుట్టూ సాగుతుందని ఇందులో పవన్ రాబిన్ హుడ్ తరహాలో కనిపించే బందిపోటు దొంగగా కనిపించబోతున్నారని ఇప్పటికే వార్తలు వినిపిస్తున్నాయి. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ హాట్ బ్యూటీ నర్గీస్ ఫక్రీ రోషనారగా.. నటిస్తుండగా అర్జున్ రాంపల్ ఆదిత్యమీనన్ శుభలేఖ సుధాకర్ కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. పూజిత పొన్నాడ ఓ ప్రత్యేక గీతంలో కనిపించబోతోంది. ఏ.ఎం. రత్నం – ఏ. దాయాకర్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.




# 'ఖిలాడి' డైరెక్టర్ తో పవన్ కల్యాణ్!

పవన్ కల్యాణ్ చేతిలో ఇప్పుడు వరుస సినిమాలు ఉన్నాయి. ఒక్కో డైరెక్టర్ తో ఒక్కో జోనర్ కి సంబంధించిన కథలకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వెళుతున్నారు. అలా ఆయన మరో నిర్మాతతో చేయడానికి సుముఖతను వ్యక్తం చేసినట్టుగా ఒక వార్త షికారు చేస్తోంది. ఆ నిర్మాత పేరు సత్యనారాయణ కోనేరు. సోషల్ మీడియాలో ఆయన పేరు ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తోంది .. ఆయన తాజా చిత్రమైన 'ఖిలాడి' ఈ నెల 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు



వస్తుండటమే అందుకు కారణం. సత్యనారాయణ కోనేరు నిర్మాణంలో చేయడానికి పవన్ ఓకే చెప్పాడనే టాక్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.ఈ టాక్ దానంతట అది పుట్టింది కాదు. 'ఖిలాడి' ప్రమోషన్స్ లో నిర్మాత సత్యనారాయణ కోనేరు మాట్లాడుతూ ఇటీవల తాను పవన్ కల్యాణ్ ను కలిసినట్టుగా చెప్పారు. ఆయనతో ఒక సినిమా చేయాలనుందని అంటే అందుకు పవన్ సుముఖతను వ్యక్తం చేశారని అన్నారు. మంచి కథను రెడీ చేసుకుని పవన్ కి వినిపించే ప్రయత్నంలో ఉన్నట్టుగా ఆయన చెప్పారు. ఈ ప్రమోషన్స్ లో ఆయన దర్శకుడు రమేశ్ వర్మ గురించి ఒక రేంజ్ లో చెప్పడమే కాకుండా ఆయనకి ఒక కారును కూడా గిఫ్ట్ గా ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిని బట్టి అంతా కూడా పవన్ తో సత్యనారాయణ కోనేరు చేయనున్న సినిమాకి రమేశ్ వర్మనే దర్శకుడు అని చెప్పుకుంటున్నారు. పవన్ కోసం మంచి కథను తయారు చేసి ఆయనకి వినిపించమని రమేశ్ వర్మతో సత్యనారాయణ కోనేరు చెప్పారనీ ఆల్రెడీ ఆ పనిలోనే రమేశ్ వర్మ ఉన్నాడని అంటున్నారు. నిజానికి రమేశ్ వర్మ ఇంతకుముందు తెరకెక్కించిన సినిమాలలో బెల్లంకొండ శ్రీనివాస్ 'రాక్షసుడు' మినహా మిగతా సినిమాలేవీ అంతగా ఆడలేదు. 'రాక్షసుడు' కూడా రీమేక్. కానీ 'ఖిలాడి' విషయంలోనే ఆయన నిర్మాత నమ్మకాన్ని సంపాదించుకున్నాడని అంటున్నారు.రవితేజ బాడీ లాంగ్వేజ్ కి తగిన కథను ఎంచుకోవడంలో .. అందుకు తగిన సన్నివేశాలను రాసుకోవడంలో .. రవితేజ మార్క్ డైలాగులను సెట్ చేసుకోవడంలో రమేశ్ వర్మ చాలా తెలివిగా ప్లాన్ చేసుకున్నాడని అంటున్నారు. ఎందుకంటే ఈ సినిమా నుంచి ట్రైలర్ వదిలిన తరువాత మరింతగా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావడం ఖాయమనే అభిప్రాయాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. నిజంగానే ఆ జాబితాలో ఈ సినిమా చేరితే పవన్ తో సినిమా చేయడం మరింత తేలిక అవుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.'భీమ్లా నాయక్' సినిమాను విడుదల దిశగా నడిపిస్తున్న పవన్ 'హరి హర వీరమల్లు' సినిమాను పూర్తిచేసే పనిలో ఉన్నారు. చారిత్రక నేపథ్యంతో కూడిన కథ కావడం వలన ఈ సినిమాపై అంచనాలు ఒక రేంజ్ లో ఉన్నాయి. ఈ సినిమా కోసం దర్శకుడు క్రిష్ భారీ సెట్లను రెడీ చేయిస్తున్నారు. ఆ తరువాత పవన్ తో సెట్స్ పైకి వెళ్లడానికి హరీశ్ శంకర్ కాచుకుని కూర్చున్నాడు. 'గబ్బర్ సింగ్' తరువాత ఈ ఇద్దరి కాంబినేషన్లో రూపొందనున్న 'భవదీయుడు భగత్ సింగ్' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అభిమానులంతా వెయిట్ చేస్తున్నారు.ఆ తరువాత సినిమాను సురేందర్ రెడ్డితో చేయాలనే ఆలోచనలో పవన్ ఉన్నాడు. అయితే అప్పటికి సురేందర్ రెడ్డి సిద్ధంగా లేకపోతే రమేశ్ వర్మను తీసుకుని పవన్ సెట్స్ పైకి వెళ్లిపోతారు. లేదంటే సురేందర్ రెడ్డి ప్రాజెక్టును పవన్ పూర్తిచేసేవరకూ రమేశ్ వర్మ వెయిట్ చేయవలసిందే. ఆ గ్యాప్ లో రమేశ్ వర్మ పవన్ స్క్రిప్ట్ కి నగిషీలు దిద్దుతూ కూర్చుంటాడా? లేదంటే వేరే హీరోతో వేరే కథను సెట్ చేసుకుని పవన్ సినిమా సమయానికి అందుకుంటాడా? అనేది చూడాలి. ఇదంతా కూడా 'ఖిలాడి' రిజల్ట్ పై ఆధారపడి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

# నా పదును తగ్గలేదు; ఫ్రాంచైజీలకు హెచ్చరికలు పంపిన సీనియర్ బౌలర్



టీమిండియా సీనియర్ బౌలర్ శ్రీశాంత్ ఈసారి ఐపీఎల్ మెగావేలంలో పాల్గొననున్నాడు. తన కనీసం ధరను రూ.50 లక్షలుగా నిర్ణయించిన శ్రీశాంత్‌ను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేస్తుందో చూడాలి. అయితే శ్రీశాంత్ మాత్రం తన బౌలింగ్‌లో పదును తగ్గలేదని.. తనను పరిగణలోకి తీసుకోవాలంటూ ఫ్రాంచైజీలకు హెచ్చరికలు పంపాడు. కాగా ఏడేళ్ల నిషేధం తర్వాత గ్రౌండ్‌లో అడుగుపెట్టనున్న శ్రీశాంత్ కేరళ రంజీ జట్టులోకి ఎంపికయ్యాడు. రెండేళ్ల తర్వాత జరగనున్న రంజీ ట్రోఫీలో శ్రీశాంత్ పాల్గొననుండడం ఆసక్తికరంగా మారింది. ఒకవేళ వేలంలో ఎంపికైతే.. తన బౌలింగ్‌ను మెరుగుపరుచుకునేందుకు రంజీ సీజన్ చక్కని అవకాశమే అని చెప్పొచ్చు.

తాజాగా శ్రీశాంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోనూ షేర్ చేశాడు. 2002లో శ్రీశాంత్ కేరళ తరపున తొలిసారి రంజీ ఆడిన మ్యాచ్ వీడియో అది. ఆ మ్యాచ్‌లో శ్రీశాంత్ బౌలింగ్‌లో బ్యాట్స్‌మన్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. "నా పదును ఇంకా తగ్గలేదు.. నన్ను పరిగణలోకి తీసుకోండి" అంటూ క్యాప్షన్ జత చేశాడు. ఇక ఐపీఎల్ మెగావేలం ఫిబ్రవరి 12,13 తేదీల్లో బెంగళూరు వేదికగా జరగనుంది. కాగా ఈసారి వేలంలోకి 590 మంది క్రికెటర్లు రాగా.. అందులో 228 క్యాప్డ్, 355 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు, అసోసియేట్ దేశాలకు చెందిన వారు ఏడుగురు ఆటగాళ్లు ఉన్నారు. ఇక రిటెన్షన్‌లో భాగంగా 33 మందిని ఆయా జట్లు అట్టిపెట్టుకున్నాయి. ఇక వేలంలో 217 మందికి అవకాశం ఉండగా.. 590 మంది పోటీపడుతున్నారు.

## ఐపీఎల్ వేలానికి సంబంధించి కీలక అప్‌డేట్.. తొలి రోజు వార్నర్, ధావన్, అయ్యర్‌తో సహా!

ఐపీఎల్–2022 మెగా వేలానికి సమయం దగ్గరపడింది. వేలానికి మరి కొద్ది గంటల సమయం మాత్రమే మిగిలి ఉంది. బెంగళూరు వేదికగా ఫిబ్రవరి 12,13 తేదీల్లో వేలం జరగనుంది. ఈ నేపథ్యంలో వేలానికి సంబంధించి ఓ కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ వేలం మొదటి రోజు(శనివారం) 590 మంది ఆటగాళ్లలో 161 మందిని మాత్రమే వేలం వేయాలని నిర్ణయించింది.కాగా శ్రేయస్ అయ్యర్,డేవిడ్ వార్నర్, శిఖర్ ధావన్, కగిసో రబాడతో సహా మరో 6 మంది స్టార్ ఆటగాళ్లు తొలిరోజు వేలంలో పాల్గొనబోతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190